


శ్రీరామకృష్ణా ఆర్ట్స్

వైకుంఠపాళి



నిర్మాత: ఎమ్. రామకృష్ణారెడ్డి బి.ఎ. దర్శకత్వం: కె. బాపయ్య

పాటలు: ఆత్రేయ సంగీతం: కె. వి. మహదేవన్

లక్ష్మీ ఫిలింస్
రిలీజ్

తెరపైన

శారద, రంగనాథ్, సత్యనారాయణ, రాజ్ బాబు, నాగభూషణం, కె వి చలం, రామదాసు

గోకిన రామారావు, కాంతాదేవి, చెన్నూరు కృష్ణమూర్తి, అరుణ, కె. విజయ. ఆంధ్రా టున్ టున్ హేమసుందర్

అతిథి నటులు : **గుమ్మడి, పుష్పలత, అల్లు రామలింగయ్య, ప్రసాద్, సాక్షి రంగారావు**

బాల నటులు ; మాస్టర్ కుమార్, బేబి సుమతి, మాస్టర్ విశ్వేశ్వరరావు, మాస్టర్ హరిక్రిష్ణ

నృత్యం: **జ్యోతిలక్ష్మి, చంద్రమోహన్, రాధిక**

తెరవెనుక

కథ-మాటలు :	పాలగుమ్మి పద్మరాజు
పాటలు :	ఆచార్య ఆత్రేయ
సంగీతం :	కె. వి మహదేవన్
ఛాయ :	పి భాస్కర్ రావు
కళ :	భాస్కరరాజు
నృత్యం	సుందరం-తార
కూర్పు :	నరసింహారావు
దుస్తులు :	యం క్రిష్ణారావు

కేశాలంకరణ :	రాము, రాజు
మేకప్ :	రమేష్, జయకృష్ణ
స్టిల్స్ :	ప్రసాద్
పబ్లిసిటి :	మూర్తి, రామారావ్ ఆర్ట్సు
ప్రెవ్ పబ్లిసిటి :	లక్ష్మి పబ్లిసిటీస్
రికార్డింగ్ :	జెమిని కోటేశ్వరరావ్, రంగసామి (మెజస్టిక్)
స్టంట్ :	మాధవన్-రాజు
రేడియో పబ్లిసిటి :	క్రియేటివ్ కమ్మర్షియల్స్, విజయవాడ

సహాయకులు

దర్శకత్వం :	ఆర్. ఆర్ శింధే, డి. జగన్నాధరెడ్డి, యన్. రఘునాధరెడ్డి
కెమెరా :	బాలకృష్ణ, సూర్యప్రకాష్
కళ :	యస్. శ్రీహరిరావు
దుస్తులు :	నారాయణరావు, సయ్యద్, చిట్టి
మేకప్ :	రాము, నాగేశ్వరరావు, మహేంద్ర

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

వైకుంఠపాళి

— కథ —

గౌరి జీవితమే వైకుంఠపాళి.

బి.ఏ. పాసయ్యేదాకా తల్లిదండ్రుల ఆదరణ ఎలాంటిదో ఆమె ఎరుగదు. అనుకోకుండా సిరిపురం రాజావారి యింట్లో మొదటిసారి ఆమెకు ఆదరణ లభించింది. రాణీ వారు ఆమెకు వరసకు పినతల్లి. లేక లేక వారికి పుట్టినబాబు ఆమె ఒడినే పెరిగాడు. గౌరి మొదటి బ్రతుకు పందెంలో చిన్న నిచ్చెన ఎక్కింది. కానీ .... రాజావారి తమ్ముడు రాయుడు — అన్నగారిని వేట నెపంమీద అడవికి తీసుకుపోయి తన అనుచరుల సహాయంతో దారుణంగా చంపేశాడు. బాబుని చంపడానికి బయల్దేరాడు. ఆస్తికి వారసులు లేకుండాచేసి ఆస్తినంతా తన సొంతం చేసుకోవాలనుకున్నాడు. అయితే రాజావారి నమ్మినబంటు డ్రైవర్ మునసలయ్య గుండు దెబ్బ తినికూడా రాజావారి జీప్‌లో వారి [illegible] [illegible] బాబును తీసుకొని హైదరాబాదులో ఉన్న లాయరు సోమసుందరంగారి వద్దకు పారిపొమ్మని హెచ్చరించి ప్రాణాలు వదిలాడు. భర్త మరణవార్త విన్న రాణీ వారు స్పృహతప్పి పడిపోయారు. ఒకవంక హంతకులు [illegible] [illegible]స్తున్నారు. గౌరి నిద్రపోతూన్న బాబుని భుజానవేసుకుని పారిపోయింది. రాయుడు తన అనుచరులను పంపాడు — ఆమెను వెంటాడి పట్టుకోమని.

రైలు స్టేషన్‌లో. గౌరి ఆ అనుచరులకు దొరికిపోయింది. ఆమె తనవాక్చక్యం అంతా ఉపయోగించింది. రైల్లో తటస్థపడిన రాము అనే అపరిచిత యువకుణ్ణి తన భర్త అనే భ్రమ అనుచరులకు కలిగించి, ప్రమాదంనుండి బయటపడింది. కానీ, ఆ అనుచరులు అదే రైల్లో ఎక్కారు. వారి కంటపడకుండా ఆమె ప్రక్క స్టేషన్‌లో దిగిపోయింది.

అది మొదలు ఆమెకు ప్రతి పందెంలో చిన్న, పెద్ద పాములు ఎదురవుతూనే వచ్చాయి. ఏ పాము నోట పడ్డా అధోగతే. కానీ తన పట్టుతో, తెలివితో, చొరవతో, ఎలాగో తనూ, బాబూ ప్రమాదానికి గురికాకుండా తప్పించుకుంటూ వచ్చింది. లాయరుగారింట ఆమె అడుగు పెట్టగానే అనుచరులు లాయరుతో మాట్లాడడం చూసింది. లాయరు అనే మాటలనుబట్టి ఆయన రాయుడు పక్షమని ఆమెకు గట్టిగా అనుమానం కలిగింది. ఇప్పుడేం చేయాలి? ఎక్కడ తలదాచుకోవాలి .... ?

లాయరు ఇంట్లోనే పనిమనిషిగా చేరింది. అదే సురక్షితమైన చోటు అనుకుంది. కాని....వాసు ఆ లాయరు గారి కొడుకే. ఆమె పనిమనిషికాదని వాసుకు తెలుసు, అయితే ఎందుకు చేరినది తన యింట్లో? ఆ నిజాన్ని రాబట్టడానికి వాసు ఆమెను అనేక విధాల వేధించడం మొదలెట్టాడు.

రాయుడు అనుచరులతో తరచు వచ్చేవాడు. బాబు గానీ, తను గాని అతని కంటపడితే సర్వనాశనం అయిపోతుంది. ఒకనాడు రాయుడు వచ్చి, రాణీ వారికి మతి భ్రమించిందనీ, ఒక ప్రైవేట్ పిచ్చాసుపత్రిలో ఆమెను పెట్టించామనీ చెప్పగా విన్నది గౌరి. ఆ సాయంత్రం రాణీ గారిని కలుసుకోవాలి. కలుసుకోడానికి బయల్దేరింది. క్రమంగా ఆమెమీద సదభిప్రాయం కలిగి, ఆమె ఏదో చెప్పడానికి వీల్లేని కష్టంలో చిక్కుకున్నదని గ్రహించిన వాసు ఆమెను వెంటాడాడు. కానీ ఆమె దారిలో తప్పిపోయింది. వాసు ఆమెకోసం వెతుకుతున్నాడు.

పిచ్చాస్పత్రిలో రాణీగారిని స్వయంగా రహస్యంగా కలుసుకొని వస్తూన్న గౌరి – రాయుడు అనుచరుల కంట పడింది. వారు ఆమెను కార్లో వెంటాడారు ఆమె పిచ్చిగా పరుగెత్తింది. ఆఖరికి బాబును ఒక చర్చిలో దాచి, తాను పరుగెత్తింది. హంతకులు ఆమెను తరుముతున్నారు. ఆమె మీద కారు ఎక్కించడానికి ప్రయత్నించారు. తలకు పెద్ద గాయమయింది.

గౌరి పెద్ద పామునోట పడిపోయేదే....

ఆమెకొరకు వెతుకుతూన్న వాసు, ఆమెను వెంటనే ఒక నర్సింగ్‌హోంలో చేర్పించాడు. స్పృహవచ్చిన గౌరి, వాసుకి తన కథను చెప్పింది. తను చచ్చిపోతే బాబును రక్షించే బాధ్యత వహిస్తానని అతనిచేత ప్రమాణం చేయించుకుంది. కానీ గౌరికి ప్రమాదం తప్పింది. అదిమొదలు ఆమె వాసు కలిసి హత్యానేరం నిరూపించడానికి సాక్ష్యం కోసం వెతకడం మొదలుపెట్టారు. కానీ లాయరు సోమసుందరం అటువంటి రుజువుకోసమే రాయుడితో స్నేహంచేసి నటిస్తున్నారని వారిద్దరికీ తెలియదు.

అడుగడుగునా ఎదురయ్యే ప్రమాదాలనుండి గౌరి,వాసూ బాబును ఎలా రక్షించారో, ఆ ప్రయత్నాలలో వారిద్దరిమధ్య అనురాగం ఎలా అంకురించిందో, సోమసుందరం తన చాకచక్యంవల్ల హత్యానేరాన్ని ఎలా రుజువు చేయడానికి సాక్ష్యం సంపాదించాడో –

వెండి తెరమీద చూడండి.

★ పాటలు ★

పాట 1 రచన ఆచార్య ఆత్రేయ
పాడినది : సుశీల, బాలసుబ్రహ్మణ్యం

ఆమె : ఓలమ్మో....! – నారాయణ నారాయణ నక్కతోక
నా మొగుడు తెచ్చాడు కొత్తకోక
నేనెందుకుంటాను కట్టుకోక – కట్టుకోక

అతడు ఓరయ్యో ! – నారాయణ నారాయణ నక్కతోక
నా పెళ్ళాం కట్టింది కొత్తకోక
నేనెందుకుంటాను ముట్టుకోక – ముట్టుకోక

ఆమె : పట్టుకోక పట్టుకోక పట్టుకోక
పదిమందిలో నన్ను ముట్టుకోక

అతడు : పట్టుకున్న వాడుండడు పట్టుకోక
కాదంటె ఇప్పుడే ఇప్పుకోక

ఆమె : ఇప్పుకుంటె పోతుంది అనుకోక
వేసుకున్న మూడుముళ్ళు మరచిపోక

అతడు మూడు ముళ్ళు చూసుకొని మురిసిపోక
ముద్దిచ్చి చల్లార్చు వయసు కాక ॥నారా॥

ఆమె : కొత్తకోక ఉంటుందా పాతకాక
కోరికలే వుండాలి తీరిపోక

అతడు : కోరికల్ని దాచుకోక తీర్చుకోక
కుర్రతనం ఉంటుందా జారిపోక

ఆమె : జనమ జనమ లుండేది తెలుసుకోక
జారిపోదు కుర్రతనం చూసుకోక

అతడు : నీ గొప్ప మాటలన్ని చెప్పి తప్పుకోక
నువు గింజుకున్న ఊరుకోను గింజుకోక ॥నారా॥

పాట 2 రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : రమేష్, సావిత్రి

ఆమె : ట్వింకిల్ ట్వింకిల్ సింపుల్ డింపుల్ బ్యూటిఫుల్
ప్రెటీ పింటూ నాటీ చింటూ లవబుల్

అతడు : చిట్టి చిట్టి నువ్వులేకుంటే జీవితమే హెల్ హెల్

ఆమె : బుజ్జీ బుజ్జీ నువ్వులేకుంటే పుట్టుక మొత్తం డల్ డల్

ఆమె : పిల్లలకోసం పెట్టాము ఇంగ్లీష్ స్కూల్
ప్రేమించటము నేర్పించడమే దానికి గోల్ గోల్ గోల్

అతడు : లవ్ ఈజ్ గాడ్ – గాడ్ ఈజ్ లవ్
ప్రేమే దైవం అంటాము–ఐ లవ్ యూ–యూ లవ్ మీ
అంటూ కలిసి వుంటాము ॥ట్వింకిల్॥

ఆమె ; నలభై యయిదు దాటినవాళ్ళు వట్టి రోగ్స్
పదహారేళ్ళకు మొదలెట్టాలి స్వీట్ రొమాన్స్

ఆతడు : మిస్‌గా వుంటే లైఫెంతో మిస్సవుతుంది
పెదవి పెదవి కలిసినప్పుడే కిస్సవుతుంది ॥ట్వింకిల్॥
ఆమె : అల్లరి పనులు చేయాలి టీనేజ్‌లో
అవి నెమరేస్తూ కూర్చోవాలి ఓల్డేజ్‌లో
ఆతడు : యూత్ ఈజ్ — లైఫ్ — లైఫ్ ఈజ్ షార్ట్
లేటైపోతే లేటేను
వన్ ఫర్ యూ వన్ ఫర్ మీ అంటూ ఇద్దరినే కందాము

పాట 3 రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : బాలసుబ్రహ్మణ్యం

అయ్యో! అమ్మో....అమ్మో....అమ్మో అమ్మో అమ్మో
గౌరమ్మో లే గౌరమ్మా—నీ గుట్టు నాకు తెలిసిందే గౌరమ్మా—నీ
పట్టు నాకు దొరికిందే గౌరమ్మా
బిత్తర చూపులు చూచేవెందుకు బిరబిర నడకలు నడిచేవెందుకు
కొత్త కథలు చెప్పకు నాకు
మెత్తగ వున్నాననుకోకు ॥గౌరమ్మో॥
కనకుండానే పిల్లాడా—అసలు మొగుడంటూ ఉన్నాడా
బిగువు సడలని ఈ సొగసు
పెళ్ళయిన పిల్లకు వుంటుందా ॥గౌరమ్మో॥
దాచుకున్న ఈ కన్నెతనంలో దాగియున్నది ఏదో గుట్టు
బయట పడక తప్పదు నేడు
పట్టువదలడీ పడుచువాడు ॥గౌరమ్మో॥

పాట 4 రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : పి. సుశీల

నిదురపో .... బాబూ నిదురపో ....
కుదురులేని లోకమందు — నిదుర ఒకటే మత్తు మందు
బూచాడు కాచుకున్నాడు—బుట్టలో నిన్ను పట్టుకెళ్తాడు
రట్టుచేయక నిదురపోతే — నీ
గుట్టు తెలియక జారుకుంటాడు ॥నిదుర॥
కన్నవారు నిన్నుగూర్చి ఎన్ని కలలు కన్నారో
ఎన్ని కళ్ళు నిన్ను చూచి ఎర్రబడుతు ఉన్నాయో
ఆ కళ్ళ ఎరుపే కడిగి నీకు ఎర్రనీళ్ళుగ చేస్తాను
ఆ కలలు పండే రోజువరకు కంటిరెప్పగ ఉంటాను ॥నిదుర॥
కొండకవతల సూర్యుడున్నాడు—కోడికూస్తే లేచివస్తాడు
కారుచీకటి కప్పిపెట్టిన—కల్లలన్నీ బయటపెడతాడు ॥నిదుర॥


పాట 5 రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : సుశీల, బాలసుబ్రహ్మణ్యం

ఆతడు : డాక్కో— డాక్కో— డాక్కో— డాక్కో—
ఆమె : లాక్కో— లాక్కో— లాక్కో— లాక్కో—

అతడు : దాక్కో దాక్కో దాక్కో
ఆమె : లాక్కో లాక్కో లాక్కో
అతడు : కౌగిల్లో దాక్కో కళ్ళల్లో దాక్కో
దాక్కొని దాక్కొని నన్ను లాక్కో
దగ్గరికి ఇంకా ఇంకా దగ్గరికి లాక్కో
ఆమె : కౌగిల్లో దాక్కో కళ్ళల్లో దాక్కో
దాక్కొని దాక్కొని నన్ను లాక్కో
దగ్గరికి ఇంకా ఇంకా దగ్గరికి లాక్కో
అతడు : దాచుకున్న వరకే సొగసు విలువ
దోచుకున్న నాడే మనసు విలువ
ఆమె : దోపిడి దొంగవు నీవె పోయి
దొంగను దోపిడి చేసేయ్ చేసేయ్ ॥దాక్కో॥
ఆమె : పొదలో వున్నవి రెండు పువ్వులు
పొంచి పొంచి వున్నవి రెండే తుమ్మెదలు
అతడు : ఏ తుమ్మెద ఏ పువ్వుదో తెలియదు
తోటమాలి చెపితే కుదరదు కుదరదు ॥దాక్కో॥
అతడు : పడుచుదనంలోనే వున్నది పరుగు
పలుపు పొంగులోనే వున్నది వురుకు
ఆమె : పగ్గాలన్నివి లేనే లేవు
హద్దుల కెన్నడు ఆగవు ఆగవు ॥దాక్కో॥

పాట 6
రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : యల్. ఆర్. ఈశ్వరి

కోరస్ : కోలు కోలు – కోలన్న కోలో
కొండదేవత మనకుతోడు – కోలో
కొండపండిన కొర్రలే కూడు – కోలో
పల్లవి జాగరత్త జాగరత్త జాగరత్తరోరొం – జాగరత్త
కొండ సివర కూకున్నావు జాగర్త
కొండ శిలవ ప్రక్కనుంది జాగ్రత్త ॥జాగరత్త॥
ముందుపడితే ముక్కలౌతావ్ – ఎనక్కిపోతే మింగుదాతావ్
కాలం కలిసి వచ్చేదాకా
వుంత సోటే వుండరోయ్ ॥జాగరత్త॥
గంగి గోవును గంతలు కట్టి కట్టేశారయ్యో
లేగ దూడకు వుచ్చులు పన్ని మాటేశారయ్యో
ఆగరో వులిగ, ఆగరో మల్లిగ – గోవు బెబ్బులై వస్తుంది
లేగ సింగమై అవుతుంది ॥జాగరత్త॥
చిట్టి అడవి అంటుకుంది ఆగబోదురో
చిల్లి ముంతతో నీళ్ళుపోసి ఆర్పలేవురో
సాలురో సంబరం చూసుకో నీ బలం
ముసుగు ముక్కలై పోతుంది
ముసించి పోనే వచ్చింది ॥జాగరత్త॥



శ్రీరామకృష్ణా ఆర్ట్స్
వైకుంఠపాళి
నిర్మాత: ఎమ్. రామకృష్ణారెడ్డి
దర్శకత్వం: కె. బాపయ్య